రెవెన్యూశాఖలో పదోన్నతులు.. బదిలీలు

జనగామ, అక్టోబర్ 8 (నమస్తే తెలంగాణ) : జిల్లా రెవెన్యూ శాఖలో పలువురు సీనియర్ అసిస్టెంట్లకు నాయబ్ తహసీల్దార్లుగా పదోన్నతి కల్పించి బదిలీలు చేయగా, మరి కొంత మంది ఎంఆర్ఐలు, ఐఆర్ఐలను వివిధ మండలాలకు బదిలీ చేస్తూ జిల్లా కలెక్టర్ సిహెచ్ శివలింగయ్య శనివారం రాత్రి ఉత్తర్వులు జారీ చేశారు. అసెంబ్లీ ఎన్నికల అవసరాల రీత్యా తాత్కాలిక విధానంలో బదిలీలు, పోస్టింగ్‌లు జరిగాయని సీసీఎల్ఏ విడుదల చేసిన ఉత్తర్వుల్లో వెల్లడించారు. స్టేషన్‌ఘన్‌పూర్ ఆర్డీవో కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ వేణుకుమార్‌కు నాయబ్ తహసీల్దార్‌గా పదోన్నతి కల్పించి పాలకుర్తికి బదిలీ చేశారు. అలాగే జనగామ ఆర్డీవో కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న అబ్దుల్ షకీర్‌ను నాయబ్ తహసీల్దార్‌గా లింగాలఘనపురానికి బదిలీ చేశారు. అనారోగ్య కారణాలతో దీర్ఘకాలిక సెలవులో ఉండి విధుల్లో చేరిన నాయబ్ తహసీల్దార్ దూపటి నవీన్ కుమార్‌కు దేవరుప్పులలో పోస్టింగ్ ఇచ్చారు. ప్రస్తుతం డిప్యుటేషన్‌పై కలెక్టరేట్‌లో పనిచేస్తున్న స్టేషన్‌ఘన్‌పూర్ ఆర్డీవో కార్యాలయ నాయబ్ తహసీల్దార్ బానోత్ కాశీంను బచ్చన్నపేటకు బదిలీ చేశారు. తరిగొప్పుల నాయబ్ తహసీల్దార్ బాశెట్టి హరిప్రసాద్‌ను జఫర్‌గడ్‌కు బదిలీ చేశారు. అలాగే జనగామ కలెక్టరేట్ సీనియర్ అసిస్టెంట్ కె శ్రీనివాసరావుకు బచ్చన్నపేట ఎంఆర్ఐగా పోస్టింగ్ ఇచ్చారు. అక్కడ ఎంఆర్ఐగా పనిచేస్తున్న జీ భగత్‌ను లింగాలఘనపురం సీనియర్ అసిస్టెంట్‌గా బదిలీ చేశారు. ఇక్కడ పనిచేస్తున్న ఎన్ శ్రీనివాసరావును ఏఆర్ఐగా రఘునాథపల్లికి బదిలీ చేశారు. అక్కడ పనిచేస్తున్న ఎన్ అన్వేష్‌కు జనగామ ఎంఆర్ఐ పోస్టింగ్ ఇచ్చారు. జనగామ ఏఆర్ఐ ఎం రాకేష్‌ను లింగాలఘనపురానికి బదిలీ చేసి అక్కడ పనిచేస్తున్న ఎం వెంకటేశ్వర్లుకు జనగామలో పోస్టింగ్ ఇచ్చారు. కలెక్టరేట్ సీనియర్ అసిస్టెంట్ సీహెచ్ విష్ణువర్ధన్‌ను జఫర్‌గడ్ ఏఆర్ఐగా నియమించారు. స్టేషన్‌ఘన్‌పూర్ ఆర్డీవో కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ ఎస్ రాజనర్సయ్యను జనగామ ఆర్డీవో కార్యాలయానికి బదిలీ చేశారు. కొడకండ్ల సీనియర్ అసిస్టెంట్ కె యాదయ్యను నర్మెటకు, అక్కడ పనిచేస్తున్న ఎం కిశోర్‌ను లింగాలఘనపురానికి బదిలీ చేశారు. డిప్యుటేషన్‌పై బచ్చన్నపేటలో పనిచేస్తున్న జఫర్‌గడ్ సీనియర్ అసిస్టెంట్ పీ ఆంధ్రయ్యను దేవరుప్పుల ఏఆర్ఐగా నియమించారు. వెయిటింగ్‌లో ఉన్న ఐఆర్ఐ ఎండీ షంషీర్‌కు చిల్పూరు తహసీల్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్‌గా పోస్టింగ్ ఇచ్చారు. డిప్యుటేషన్‌పై కలెక్టరేట్‌లో పని చేస్తున్న బచ్చన్నపేట ఏఆర్ఐ వీ శ్రీకాంత్‌కు పాలకుర్తి ఎస్ఏగా పోస్టింగ్ ఇచ్చారు.

అన్ని రంగాల్లో నియోజకవర్గం అభివృద్ధి

- దేశంలో మార్మోగిపోయే మేనిఫెస్టో సిద్ధం
- వరంగల్ సభలో ప్రకటించనున్న సీఎం
- కేటీఆర్ సభను విజయంతం చేయాలి
- పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి

సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు

కొడకండ్ల, అక్టోబర్ 8 : అన్ని రంగాల్లో నియోజకవర్గాన్ని, మండలాన్ని సమగ్రంగా అభివృద్ధి చేశానని, ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అందించానని, యువతకు సరైన ఉద్యోగావకాశాల కోసం ఎర్రబెల్లి ట్రస్ట్ ద్వారా సేవాలందించానని పంచాయతీ రాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. రాజకీయాల్లో యువత నిలదొక్కుకోవడానికి గ్రామాల వారీగా ఎంపిక చేసి వారికి అండగా ఉంటానన్నారు. యువతతోనే రాజకీయాలు శక్తివంతమవుతాయని, అందుకోసం తాను, బీఆర్ఎస్ ప్రభుత్వం కృషి చేస్తున్నదని మంత్రి చెప్పారు. ఆదివారం మండల కేంద్రంలోని పద్మశాలి భవన్‌లో బీఆర్ఎస్ యూత్ మండలాధ్యక్షుడు దేశగాని సతీశ్ గౌడ్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఎర్రబెల్లి మాట్లాడుతూ ఎన్నో ఏండ్లు వివక్షకు గురైన తెలంగాణను తెచ్చి అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలిపిన కేసీఆర్ ప్రభుత్వానికి ఓటు వేయాలన్నారు. బీఆర్ఎస్ ప్రవేశ పెట్టిన పథకాలనే కాపీ కొట్టి కాంగ్రెస్ మేనిఫెస్టో ప్రకటించి తెలంగాణ ప్రజలను ప్రలోభాలకు గురిచేస్తున్నదన్నారు. వరంగల్‌లో జరిగే భారీ బహిరంగ సభలో దేశం నివ్వెరపోయేలా, ప్రతిపక్షాలకు నిద్రలేకుండా చేసే మేనిఫెస్టోను కేసీఆర్ ప్రకటిస్తారని మంత్రి చెప్పారు. త్వరలో చెన్నూరు రిజర్వాయర్ ద్వారా కొన్ని గ్రామాలకు నీరందిస్తామని తెలిపారు. కరోనా సమయంలో ప్రజలకు అందుబాటులో ఉన్నానని, సొంత కొడుకులా రోగులకు సేవలందించానన్నారు. నియోజకవర్గాన్ని అభివృద్ధి చేశానని, ఇక కార్యకర్తలు, యువతను బాగుచేయడమే తన పని అన్నారు. తొర్రూరులో సోమవారం జరిగే కేటీఆర్ సభకు తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. యువత బైక్ ర్యాలీతో మంత్రి కేటీఆర్‌కు స్వాగతం పలకలాన్నారు. కార్యక్రమంలో డీసీసీబీ వైస్ చైర్మన్ కుందూరు వెంకటేశ్వర్ రెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు సిందె రామోజీ, మండల ఎన్నికల ఇన్‌చార్జి భానుకిరణ్, ఏఎంసీ చైర్మన్ పేరం రాము, ఎంపీపీ ధరావత్ జ్యోతి, జడ్పీటీసీ కేలోత్ సత్తెమ్మ, అందె యాకయ్య, దీకొండ వెంకటేశ్వర్ రావు, గాంధీనాయక్, పసునూరి మధుసూదన్, కుందూరు అమరేందర్ రెడ్డి, మేటి సోమరాములు, ఎండీ ఆసిఫ్, పన్మటింటి అశోక్, తీగల సందీప్, తాళ్ల శోభన్, ఎడెల్లి రణధీర్, ప్రవీణ్, పాలెపు సతీశ్, ధరావత్ వీరన్న, నరేశ్, అనపర్తి క్రాంతి, మహ్మద్ పన్న, కుంచం హరీశ్, దేశబోయిన అయిలుమల్లు, సోమేశ్, ముత్యం మధు, దూలం మధు, బండారి సోమన్న, ఉపేందర్, సోమారపు సతీశ్, సాయి, బాకీ శ్యాంప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

మంత్రి సమక్షంలో చేరికలు

దేవరుప్పుల, అక్టోబర్ 8 : మండలంలోని పెదతండాకు చెందిన కాంగ్రెస్ నాయకులు గుగులోత్ బిచ్చు, పాండు, వీరన్న, బిక్కు, నర్సింహ, శర్ల నాయక్, వెంకన్న, దిలీప్, యాదగిరి, అమర్‌సింగ్ తదితరులు బీఆర్ఎస్ నాయకులు చంద్రభాను, వసీందర్ ఆధ్వర్యంలో మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. పాలకుర్తి క్యాంపు కార్యాలయంలో ఆదివారం వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో చిత్తశుద్ధితో పనిచేసి కారు గుర్తుకు అత్యధిక ఓట్లు పడేలా కృషి చేయాలన్నారు. కేసీఆర్ చేస్తున్న అభివృద్ధిని, అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని మంత్రి సూచించారు.

మంత్రి ఎర్రబెల్లి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన పెదతండా కాంగ్రెస్ నాయకులు

రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్న సీఎం

ఆర్థిక సాయం అందజేస్తున్న రమేశ్ యాదవ్

రఘునాథపల్లి, అక్టోబర్ 8 : భారత రాజ్యాంగం ప్రకారమే సీఎం కేసీఆర్ తెలంగాణను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్నారని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు వారాల రమేశ్ యాదవ్ అన్నారు. మండలంలోని గబ్బెట బస్టాండ్ సమీపంలో నూతనంగా ఏర్పాటు చేయనున్న బాబా సాహెబ్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహానికి ఆర్థిక సాయం అందించాలని కమిటీ సభ్యులు ఆదివారం కోరగా, ఈ మేరకు ఆయన రూ. 5 వేలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్న రాష్ట్రాలతోనే అభివృద్ధి సాధ్యమవుతుందని ఆనాడే అంబేడ్కర్ చెప్పాడన్నారు. రాష్ట్రంలో ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను ఇతర రాష్ట్రాల్లో ప్రవేశపెట్టాలని అక్కడి ప్రజలు ప్రభుత్వాలపై ఒత్తిడి తెస్తున్నారన్నారు. కార్యక్రమంలో ఇంజ వెంకటస్వామి, కొడిశాల సుధాకర్, కమిటి సభ్యులు పాల్గొన్నారు.


మత్స్యశాఖ డైరెక్టర్ స్వామిని సన్మానిస్తున్న ముదిరాజ్‌లు

మత్స్యశాఖ డైరెక్టర్‌కు సన్మానం

జనగామ రూరల్, అక్టోబర్ 8 : మండలంలోని శామీర్‌పేట పెద్దమ్మ ఆలయం వద్ద ఇటీవల జిల్లా మత్స్యశాఖ పారిశ్రామిక సహకార సంఘం డైరెక్టర్‌గా ఎన్నికైన బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి నిమ్మల స్వామిని ఆదివారం ముదిరాజ్ సంఘం నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ముదిరాజుల అభివృద్ధికి కృషి చేస్తానని స్వామి తెలిపారు. కార్యక్రమంలో కులపెద్ద చేర్యాల సత్యనారాయణ, గువ్వల పుల్లయ్య, చాపల నర్సింహులు, పిట్టల రవీందర్, నిమ్మల రామచందర్, మహేందర్, రఘుపతి, ప్రసాద్, మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

టోర్నమెంట్‌ను ప్రారంభిస్తున్న జడ్పీ చైర్మన్ పాగాల సంతోష్‌రెడ్డి

క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభించిన పాగాల

చిల్పూరు, అక్టోబర్ 8 : మండలంలోని రాజవరంలో గ్రామస్థాయి మినీ రాజవరం ప్రిమియం లీగ్ (ఆర్‌పీఎల్) క్రికెట్ టోర్నమెంట్‌ను ఆదివారం జనగామ జడ్పీ చైర్మన్, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు పాగాల సంపత్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం క్రీడలను ప్రోత్సహిస్తూ ప్రతి గ్రామంలో క్రీడా ప్రాంగణాలను ఏర్పాటు చేసి కిట్లను అందజేసిందని అన్నారు. అనంతరం క్రీడాకారులకు కేసీఆర్ స్పోర్ట్స్ కిట్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బత్తుల సూర్యనారాయణ, బేడ బుడిగ జంగాల మండలాధ్యక్షుడు మోటం రాజు, బీఆర్ఎస్ నాయకులు రంగు రవిగౌడ్, రమేశ్, అశోక్, క్రికెట్ టోర్నమెంట్ ఆర్గనైజర్స్ ఎడ్ల శ్రీనివాస్, ఎడ్ల రాజేశ్, ఎడ్ల ప్రశాంత్, ఎడ్ల రాకేశ్, గంగారపు విష్ణు, ఎడ్ల కిరణ్‌కుమార్, యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

మతోన్మాద విధానాలు అవలంబిస్తున్న బీజేపీ

మాట్లాడుతున్న రాపర్తి రాజు

లింగాలఘనపురం, అక్టోబర్ 8 : దేశంలో బీజేపీ ప్రభుత్వం మతోన్మాద విధానాలు అవలంబిస్తోందని, ప్రజలను సమీకరించి ఉద్యమం చేపడతామని సీపీఎం కార్యదర్శివర్గ సభ్యుడు రాపర్తి రాజు అన్నారు. లింగాలఘనపురంలో గోసంగి శంకరయ్య అధ్యక్షతన ఆదివారం జరిగిన సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటు పరం చేస్తూ, ప్రపంచ బ్యాంకుకు తొత్తుగా బీజేపీ మారుతోందన్నారు. ఈ నెల 12, 13 తేదీల్లో లింగాలఘనపురంలో సీపీఎం శిక్షణా తరగతులను నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. సమావేశంలో రాపోలు సమ్మయ్య, మబ్బు ఉప్పలయ్య, చెన్నూరు ఉప్పలయ్య, భిక్షంగౌడ్, ఎల్లయ్య, తాళ్లపెల్లి నర్సయ్య, దేవదానం పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

సెప్టిక్ ట్యాంక్ క్లీనర్

SepTeK

★ సెప్టిక్ ట్యాంక్ క్లీనర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫార్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు. Cont: 9849145043, 9866584455.
NTW-315036

PLOT FOR SALE

★మీ పిల్లల బంగారు భవిష్యత్తు కొరకు... 1 గుంట భూమి 2 లక్షలు మాత్రమే (121 గజాలు). యాదాద్రి దగ్గర... ఆలేరు వద్ద. అతి తక్కువ ప్లాట్లు కలవు. Cont: 8008091512. స్పాట్ రిజిస్ట్రేషన్.
NT-317956

WANTED

★రామకృష్ణ గ్రూప్ Hyd, VJA శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల సేవకు, బేబి కేర్, ఇంటి/ వంటపని చేయుటకు వర్కర్స్ కావలెను. భో|| + వ|| + జీతం: 15-22 వేలు. ఏజెంట్లకు 5000/- కమీషన్. ఫోన్: 9281452833, 9281452844.
NT-320501

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552

HANAMKONDA	WARANAGAL
9182777563	9182777556
9182777618	9182777557
9182777213	9182777558

JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777554
JANGAON - 9182777565